# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం08 ఫిబ్రవరి2025

Digital Edition


# ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు?

ప్రజా గొంతుక డెస్క్ హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని ఏ చట్టంలో ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని నిలదీశారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇవాళ ఢిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అసలు కులగణన జరిపిన విధానమే సరిగా లేదని, 50 శాతం ఇళ్లకు సర్వే సిబ్బంది వెళ్లనేలేదని ఆరోపించారు.




తెలంగాణలో కులగణన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్య వల్ల బీసీల సంఖ్య తగ్గిందన్నారు. ఇది చాలా విచారకరం అని చెప్పారు. తూతూమంత్రంగా సర్వే చేశారని విమర్శించారు. ఈ సర్వేపై అనేక బీసీ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.

# మీసేవలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు ఒక కీలక ప్రకటన చేసింది. ఇకపై కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. అంతే కాదు, కొత్త రేషన్ కార్డులు మాత్రమే కాకుండా ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేరు మార్పులు, చిరునామా మార్పులు, ఇతర మార్పులు అవసరమైనా వాటిని కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించిందిఈ ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు ప్రభుత్వం మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తును అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు తమ సమీపంలోని మీ సేవ కేంద్రాలను సందర్శించి అవసరమైన మార్పులు, కొత్త దరఖాస్తులను చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీ ఎప్పటికీ కొనసాగుతుందని, దీనికి ఒక నిర్దిష్టమైన గడువు లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది.






# అరెస్టు వారెంట్‌పై సోనూ సూద్ సంచలన ప్రకటన

ప్రజా గొంతుక డెస్క్ బాలీవుడ్ నటుడు సోనూ సూద్పై తాజాగా పంజాబ్ లూధియానా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోనూ సూద్ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టాలని ముంబైలోని అందేరి వెస్ట్లో ఉన్న ఒషివారా పోలీస్ స్టేషన్కు కోర్టు ఆదేశించిందిఅయితే ఈ కేసు విషయంపై నటుడు సోనూ సూద్ తాజాగా ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని సోనుసూద్ పేర్కొన్నారు. తాము బ్రాండ్ అంబాసిడర్లము కాదని.. తమకు ఏ విధంగానూ సంబంధం లేదని తెలిపారు. ఈ మేరకు సెలబ్రిటీలను టార్గెట్ చేయడం బాధాకరం అని ఆయన అన్నారు. కోర్టు సమన్లపై ఈనెల 10న తన లాయర్లు ప్రకటన చేస్తారని సోనూ సూద్ తెలిపారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటాము అని రాసుకొచ్చారు.

# 'క్యారెక్టర్ ఉంది కాబట్టే అలా చేశా'..!

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వైసీపీలో చక్రం తిప్పిన చాలా మంది నేతలు ఒక్కొక్కరిగా బయటికి వెళ్తుండటం హాట్ టాపిక్ గా మారింది. జగన్ ఈ కామెంట్స్ చేసిన గంటల వ్యవధిలోనే విజయ సాయిరెడ్డి స్పందిస్తూ ఓ ట్వీట్ చేశారు. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత ఉన్నాయని చెప్పుకొచ్చారు. క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదని స్పష్టం చేశారు. భయం అనేది తనలో ఏ అణువు అణువు లోనూ లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నాను అంటూ క్లారిటీ ఇచ్చారు. ఈ ట్వీట్ లో జగన్ పేరును మాత్రం విజయసాయిరెడ్డి ప్రస్తావించలేదు.



# స్వర్ణాంధ్ర-2047 పైనే మా ఫోకస్

ప్రజా గొంతుక డెస్క్ వన్ ఫ్యామిలీ, వన్ ఏఐ ప్రొఫెషనల్, వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, దీనికి కేంద్ర సాయం అవసరమని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. సచివాలయానికి ఇవాళ వచ్చిన సుమన్ బేరీకి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలను, అభివృద్ధి ఆకాంక్షలను ముఖ్యమంత్రి వివరించారు.



# రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఈసీ




ప్రజా గొంతుక డెస్క్ రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు.

## కేటీఆర్ ను కలిసిన అసెంబ్లీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



బీఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ శుక్రవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను నార్సింగ్ జయభేరి టెంపుల్ ట్రీ కాలనీలోని తన నివాసంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.తన నియామకాన్ని పార్టీపై ఉన్న విశ్వాసానికి, ప్రజల సేవకు అంకితం చేస్తానని తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ నాయకత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

## కుత్బుల్లాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సుకోసం అధికారులతో భరత్ సింహారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో కుత్బుల్లాపూర్ గ్రామస్థులు ట్రాఫిక్ సమస్య వల్ల ట్రాఫిక్ సమస్యతో ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని సీనియర్ సిటిజన్స్ తెలియజేయడంతో కుత్బుల్లాపూర్ డీసీ నర్సింలు ,జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు మరియు ట్రాఫిక్ సీ ఐ శ్రీనివాస్ లతో కలిసి కుత్బుల్లాపూర్ గ్రామం లో పర్యటంచిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ్ రెడ్డి.ఈ కార్యక్రమం లో వీరారెడ్డి,పెద్ది మల్లేష్,గోపాల కృష్ణ,మురళి,శ్రీరాములు,నర్సింలు,ఉలిపి సత్తయ్య,నార్లకంటి నాగేష్,బండి బిక్షపతి,రాంరెడ్డి,నరహరి,బుచ్చి రెడ్డి,రఘుపతి రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,ప్రవీణ్,శ్రవణ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## హాలియా పోలీసు ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన కబడ్డీ టోర్నమెంట్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా:ఫిబ్రవరి:07



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానికహాలియా పోలీసు ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన కబడ్డీ టోర్నమెంట్06-02-2025న హాలియా భారతీయ స్కూల్లో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజ్ ఈ కార్యక్రమం హాలియా సీఐ జనార్దన్ గౌడ్,ఆధ్వర్యంలో భారతీయ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు స్వాతి మేడం, పాఠశాల పిఈటి పిల్లి నరేష్ యాదవ్ వారికి బొకేతో స్వాగతం పలకడం జరిగింది మరియు ఎంఈఓ గుండా కృష్ణమూర్తి మండల పీడీ వెంకటరామిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చెన్నుపాటి డోమినిక్, అనుముల స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు కాకునూరి రాము, వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు, రమేష్, లక్ష్మణ్ ,మంగ్య నాయక్, సురేష్, మరియు భారతీయ స్కూల్ఉపాధ్యాయ బృందం ఉషారాణి,భారతి,సందీప్,యాదమ్మ,శ్రీలత,సమత,స్రవంతి,సౌజన్య,విజయలక్ష్మి, శౌరీసార్,సునిత,అన్ని పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది

## పెన్షనర్లకు ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలి:.... జేఏసీ మారం శ్రీనివాస్...

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకిర్: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా:ఫిబ్రవరి:07



పెన్షనర్లకు ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని మిర్యాలగూడ విద్యుత్ ఉద్యోగుల కార్యాలయంలో జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఆంజనేయులు, షఫీ, విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తుముల నారాయణ, నామిరెడ్డి దయాకర్ రెడ్డి, సల్మాన్, గుడిసెల ముత్తయ్య, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 30 సంవత్సరాల పై సర్వీస్ పూర్తి చేసుకుని ఆ సర్వీసులో ఇన్కమ్ ట్యాక్స్ కూడా చెల్లించి రిటైర్ అయిన తదుపరి వారి సర్వీస్కు పరిహారంగా కొంత మొత్తం జీవన భృతిగా చెల్లిస్తారు పెన్షన్ అనగా ఆదాయం కాదు ఆదాయం కానప్పుడు ఆదాయపు పన్ను ఎలా రికవరీ చేస్తారు ఆదాయం అంటే ఉద్యోగుల జీతాలు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు ఇవన్నీ ఆదాయం క్రింద వస్తాయి, కానీ ఉద్యోగ జీవిత కాలం ప్రభుత్వాల కోసం సేవ చేస్తే రిటైర్ అయిన పిదప జీవనం గడుపుటకు ఇచ్చే భృతిని, ఆదాయంలో క్రింద ఎలా చూస్తారు కావున గౌరవనీయులైన కోర్టులు ఈ విషయంలో స్పందించి సుమాటో గా స్వీకరించి ప్రభుత్వాలకు పెన్షన్లు ఆదాయంలో క్రింద లెక్కించ వద్దని ఆదేశాలు ఇవ్వాల్సిందిగా గౌరవనీయులైన కోర్టులను మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి రిటైడ్ ఉద్యోగస్తులకు ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తు పత్రిక మీడియా ద్వారా తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో భాగంగా కర్ర రామ్ రెడ్డి, వనం పర్వతాలు, రాంబాబు, వీరభద్రరావు, శివ, రాజేశ్వరరావు, రవీందర్, రాంబాబు, ఈసుమియా సత్తార్, కృష్ణారావు, మురళీధర్ రావు, నరసింహారావు, రామారావు, కరుణాకర్ రెడ్డి,పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరమన్న కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక
కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసి రెడ్డి బల్ రెడ్డి గారు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) ఎల్ఓసీ మంజూరి పత్రాలను కేసి రెడ్డి,రామ్ గోపాల్ రెడ్డి ల కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎమ్ సీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొంగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తోమాలపల్లిలో సీసీ రోడ్డుపై చెత్తకుప్ప వేసి నెలరోజులైనా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు మండలం తోమాల పల్లి గ్రామంలో కర్రెమ్మ గుడి దగ్గర నడి ఊరిలో సీసీ రోడ్డుపై చెత్త వేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే వర్కర్స్ చెత్తకుప్పని ఎత్తకుండా నెల రోజులు కావస్తున్న ఆ చెత్త కుప్ప ఇప్పటివరకు అక్కడే ఉంది. కాబట్టి పై అధికారులకు తెలియజేస్తున్నాం.

## పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20 వ వార్షిక మహోత్సవంలో ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్ నగర్ లో గల పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20వ వార్షిక మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ఎస్.ఆర్.నాయక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధిగా జీవించేలా ఆశీర్వదించాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కొంపల్లి మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్,కొంపల్లి మున్సిపల్ బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్,నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ,పీ.వి. భాస్కర్ రెడ్డి,హరిబాబు యాదవ్,పూర్ణ చందర్ గుప్త , జగతయ్య, అనిల్, రామకృష్ణ, దుర్గారావు, మహేందర్ రెడ్డి, వల్లూరి ప్రసాద్, రాజేష్, ఆలయ కమిటి సభ్యులు. బొబ్బా రంగారావు, బొబ్బ ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, ఆలూరి వెంకట శేషయ్య భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుని కలిసిన పెద్దవూర మండల బిజెపి సీనియర్ నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:07

భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గా రెండవ సారి నియమితులైన డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డికి జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కంభంపాటి కృష్ణ ,నాగార్జున సాగర్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పాల్తి శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చిట్టి మల్ల సరేష్,పెద్దవూర మండల జనరల్ సెక్రెటరీ పల్లబోయిన ఆంజనేయులు, మండల నాయకులు జూలకంటి మట్టరెడ్డి ,మరియు కుంటిగొర్ల రాజశేఖర్ ,రమావత్ శ్రీరాములు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు

## ద్వాజారోహన శంకుస్థాపన లో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట లోని స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ద్వాజారోహన శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని స్వామివారిని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాథరపు అశోక్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన. బి ఆర్ఎస్ మండల నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి

మేడ పల్లి గ్రామానికీ చెందిన బి ఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకుడు , గాథం స్వామి-హేమ లత దంపతుల కూతురు చి: అక్షయ శ్రీ “” సారీ ఫ%శీ%క్షన్ కు హాజరైన చిన్నారిని ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షుడు భానోత్ సారంగపాణి పాక్స్ ఛైర్మన్ చెట్టు పల్లి మురళి దర్ గారు, మాజీ ఎంపీటీసీ గుగులోతు సారయ్య , గ్రామ పార్టీ అధ్యక్షుడు నడి గొట్టు వెంకన్న , గొల్ల పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార స్వామి గారు, పాషా మోటూరి ప్రశాంత్ , గాదం కొమరయ్య ,సురేష్ ,చిన్నారిని ఆశీర్వదించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.


శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 7:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, టిక్యా దేవమ్మ గూడెం కు చెందిన నేనావత్ ఆంజనేయులు ప్రమాదవశాస్తు ఆక్సిడెంట్ కావడంతో మృతి చెందిన ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధులనుండి 10,000 వేల పదివేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, రాజేందర్ నాయక్,కోళ్ల. ఫుల్ సింగ్, రాందాస్, గోపి, మాన్య, దీప్లా,తేజ,హనుమంతు,కోటి,.విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్నా బిసి నాయకులు బండారి గంగాధర్.


శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 7 :



మెదక్ జిల్లా.హత్నూర మండల్ కాసాల గ్రామానికి చెందిన పోలీస్ యాదన్న కుమారుడు కొన్నాల శరత్ చంద్ర%ధ% రమ్య దంపతుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు “బండారి సంతోష %ధ%గంగాధర్.ఈ కార్యక్రమంలో బి జిఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్ బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, గుర్రాల భూపాల్ మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న బీసీ నాయకులు బండారి గంగాధర్ సంతోష దంపతులు.

శివంపేట.ప్రజాగొంతుక న్యూస్, ఫిబ్రవరి 7 :



మెదక్ జిల్లా.శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి బిక్షపతి%ధ% వీరమ్మ దంపతుల కుమారుడు పెద్దపులి వినయ్ గార్ల ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి సంతోష%ధ% గంగాధర్.ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్,బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,గుర్రాల భూపాల్,పిల్లి మణికంఠ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# 10 న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి:07

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్కు నిరసనగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ 10వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా, సభను జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి కోరారు. ఈరోజు ఐద్వా నల్గొండ జిల్లా కమిటీ సమావేశం పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో జరిగింది ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ మహిళలకు బడ్జెట్లో సరి ఒక వాటా దక్కలేదని అన్నారు విద్యా వైద్యం ఉపాధి మహిళా సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని పేద మధ్యతరగతి వర్గాల పైన పన్నుల భారం అధికంగా వేసిందని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు ఇప్పటికైనా బడ్జెట్ సవరించి తెలంగాణకు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు ప్రతిపక్ష రాష్ట్రాల పైన సవతి తల్లి ప్రేమ చూపించడం కరెక్ట్ కాదని తెలియజేశారు రేపు ఇందిరాపార్క్ వద్ద 10వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీసు బేరర్స్ భూతం అరుణకుమారి పాదూరి గోవర్ధన కారంపూడి ధనలక్ష్మి ఎస్కే సుల్తానా దామెర లక్ష్మీ జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి జంజరాల ఉమా నాగమణి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సమ్మర్? యాక్షన్? ప్లాన్? నేపథ్యంలో మెయింటెనెన్స్? పనులు మెదక్? పట్టణ ట్రాన్స్?కో ఏడీఈ మోహన్?బాబు, ఏఈ నవీన్?
ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)

జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంలో సమ్మర్? యాక్షన్? ప్లాన్?లో భాగంగా నాణ్యమైన విద్యుత్తును అందించడంతో పాటు వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పట్టణంలోని విద్యుత్తు సబ్?స్టేషన్? మెయింటెనెన్స్?, ఇతర పనులు చేయడంతో పాటు పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్?ఫార్మర్లు ఏర్పాటు, ఆయా పనులు చేపట్టనున్నందున మెదక్? పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్?కో ఏడీఈ మోహన్?బాబు, పట్టణ ఏఈ నవీన్? శుక్రవారం ఒక ప్రకనలో తెలిపారు. ఈ సందర్భంగా మెదక్? పట్టణంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్? సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు సహకరించాలని ఏడీఈ మోహన్? బాబు, ఏఈ నవీన్? కోరారు.

# రాబోయే ఎలక్షన్లో మాలల సత్తా చూపిస్తాం ఖబర్దార్.

నీలం నరేందర్ మాల మహానాడు జిల్లా నాయకులు భువనగిరి
ఫిబ్రవరి 7 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా మాల మహానాడు నాయకులు నీలం నరేందర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.మాట్లాడుతూ మాలల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీవు ఈరోజు మాల మాదిగలకు చిచ్చు పెట్టి వర్గీకరణ అమలు చేస్తున్నానని తీర్మానం చేయడం సమంజసం కాదన్నారు మాలలు ప్రభుత్వాన్ని దించే వరకు వెనకాడరని మాలల సత్తా ఏమిటో చూపిస్తారని ఆయన అన్నారు మాలలు ఓటుతో గెలిచిన నీవు మాలలనే మోసం చేస్తావా అని ఆయన ఎద్దేవ చేశారు భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇక నూకలు చెల్లినట్లేనని ఆయన అన్నారు వర్గీకరణను చేసే అధికారం రాష్ట్రాలకు లేకున్నా వర్గీకరణ అమలు చేయడం సాధ్యం కాదని తెలిసిన అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు మీకు చేతనైతే రాజ్యాంగబద్ధంగా పార్లమెంటులో బిల్లు పెట్టి పాస్ చేయించుకోవాలన్నారు అప్పుడు మాలలు స్వాగతిస్తారు అని ఆయన అన్నారు కానీ రాజకీయంగా వర్గీకరణ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు

# చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన ఎన్పిఆర్డి సభ్యులు

**కేంద్రం 300 నుండి 5 వేలకు పెన్షన్ పెంచాలి. అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలి.**
**కేంద్ర బడ్జెట్లో దివ్యాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలి.ప్రజా గొంతుక,/రంగారెడ్డి జిల్లా బ్యూరో**




పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం 300 నుండి 500 వరకు దివ్యాంగులకు పెన్షన్ పెంపొందించాలని డిమాండ్ చేస్తూ ... వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆడి వయ్య ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ.300 నుండి 5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1000 మంది వికలాంగులు హాజరు అవుతున్నారు.దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులున్నారు. డబ్ల్యుహెచ్ఓ లెక్కల ప్రకారం 16శాతం మంది వికలాంగులు ఉన్నారు. 2011నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగినవి. కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ స్కీమ్ వికలాంగులందరికి వర్తింపచేయాలి. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలి. 2015 డిసెంబర్ 3న ఆర్భాటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భారత్ అభియాన్ పథకం అమలు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఫలితంగా 2024 సంవత్సరం పూర్తి అవుతున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయాం. కేంద్ర ప్రభుత్వం అసమర్థత వలన 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2007 ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం,నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. 2016 ఆర్పిడి చట్టానికి సవరణ చేయడానికి విడుదల చేసిన గెజిట్ను రద్దు చేయాలి. 2016 ఆర్పిడి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టు 10 ఏండ్ల నుండి చైర్మన్స్ నియమించడం లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అందని ద్రాక్షగా మారుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ వలన వికలాంగులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎన్పిఆర్డి డిమాండ్.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ వాటా 300 రూపాయలను 5000లకు పెంచాలి. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి,ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయాలి,రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా చట్టాన్ని చేయాలి. ప్రతి ఏటా 15 శాతం పెన్షన్ పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలి,ఉపాధి హామీ పథకంలో వికలాంగులు చేయడానికి అనువుగా ఉన్న పనులను గుర్తించి పని కల్పించాలి. దరఖాస్తూ చేసిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలి,ఆ వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలి,అన్ని రకాల రైలులలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్దరించాలి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యుడిఐడి కార్డునే గుర్తింపుగా పరిగణించాలి,బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించాలి, వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విద్యా పాలసి చేయాలి,సకలాంగుల క్రీడాకారులతో సమానంగా వికలాంగుల క్రీడాకారులను ప్రోత్సహించాలి. పారా క్రీడాలను అభివృద్ధి చేయాలి,కేంద్ర ప్రభుత్వ శాఖలాన్ని వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలి.2016 ఆర్పిడి చట్టంతో పాటు ఇతర వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. 2016 ఆర్పిడి చట్టం చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టుకు చైర్మన్ లను వెంటనే నియమించాలని పలు రకాల డిమాండ్లతో ఈ నెల 10న ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద భారీ బహిరంగ సభ తో తమ డిమాండ్లను వ్యక్తపరుస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం...

రూ.500 కోట్ల పెట్టుబడితో హెచ్ సీ రోబోటిక్స్ విస్తరణ ఈ ఏడాది కొత్తగా 500 మందికి.. 3 ఏళ్లలో 2వేల మందికి ఉద్యోగాలు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాలకు ఐటీ కంపెనీలు మేం పెట్టుబడులు తీసుకొస్తుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం.. బకాయిలు చెల్లిస్తాం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-







రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్రం లో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సెంటిలియాన్ నెట్ వర్క్స్ కు చెందిన హెచ్ సీ రోబోటిక్స్ ముందుకొచ్చినట్లు వివరించారు. ఆ వివరాలను శుక్రవారం కంపెనీ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా సెంటిలియాన్ నెట్ వర్క్స్, హెచ్ సీ రోబోటిక్స్ తొమ్మిది దేశాల్లో డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ సాఫ్ట్ వేర్, టెలి కమ్యూనికేషన్, రోబోటిక్స్, విమాన రక్షణకు సంబంధించిన సాఫ్ట్ వేర్ అభివృద్ధితో పాటు పలు రంగాల్లో సేవలు అందిస్తూ.. 2వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. తాజాగా మరో రూ.500 కోట్లు పెట్టేందుకు ముందుకొచ్చారు. ఫలితంగా ఈ ఏడాది 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయి. ఈ సంఖ్య మూడేళ్ల లో 2వేలకు చేరుతుంది" అని అన్నారు. " ఇప్పటీ వరకు ఐటీ రంగంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్ కే పరిమితమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల యువతకు ఉద్యోగాలను కల్పించాలనే సంకల్పంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలని సంకల్పించాం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఆ దిశగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం. సెంటిలియాన్ నెట్ వర్క్స్ సంస్థ ఇప్పటికే తమ కార్యకలాపాలను కరీంనగర్ లో ప్రారంభించింది. మరికొన్ని సంస్థలు కూడా ముందుకొచ్చాయి" అని వివరించారు. "రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం. వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.4500 కోట్లు 2016 నుంచి పెండింగ్ లో ఉన్నాయి. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిలను చెల్లించేందుకు చొరవ తీసుకున్నాం. సహేతుక కారణాలు చూపకపోతే గతంలో పరిశ్రమల ఏర్పాటుకు గతంలో కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం. ఇతర అవసరాలకు భూములను వినియోగిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. పరిశ్రమల పునరుద్ధరణకు గతంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ పై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నాం. దీని వల్ల పరిశ్రమలకు మేలు జరుగుతుందని భావిస్తే అధిక నిధులు కేటాయించి యథావిధిగా కొనసాగిస్తాం" అని చెప్పారు. "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉంది. గతేడాది దావోస్ లో చేసుకున్న 18 ఒప్పందాల్లో 17 పట్టాలెక్కాయి. 10 ఒప్పందాల పురోగతి 50 శాతం కంటే ఎక్కువగా ఉంది. కేవలం ఒప్పందాలు చేసుకుని రావడమే కాదు.. వాటిని కార్యరూపంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం. ఈ ఏడాది కూడా మేం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాం. మేం ఉద్యోగాలను కల్పించేందుకు పాటు పడుతుంటే.. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ పారిశ్రామికవేత్తలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపించారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నడూ భూసేకరణ పనులను అడ్డుకోలేదు. రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించాం. ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొడుతూ అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయి. మాకు రాజకీయాలు కాదు..రాష్ట్రాభివృద్ధే ముఖ్యం. పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్న పాలసీలను కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సెంటిలియాన్ నెట్ వర్క్స్ ఛైర్మన్,ఎండీ వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, ఆ సంస్థ ఇండియా ఆపరేషన్స్ హెడ్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ చేతులమీదుగా పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ చర్ల మండలం లోని పూజారి గూడెం, లెనిన్ కాలనీ, సింగాసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్లోని 130 మంది నిరు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నీలి ప్రకాష్,చర్ల ఎస్.ఐ.కేశవ్ లు పాల్గొన్నారు.వారి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు పూజారి రాజేశ్వరి, లక్ష్మీ నారాయణ,సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి , సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్,రిటైర్డ్ టీచర్ కొంగూరు. నర్సింహారావు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.ఇటీవల డాక్టరేట్ పొందిన నీలి ప్రకాష్ ను సంస్థ ప్రతినిధులు శాలువా కప్పి సన్మానించారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఊపిరి

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పొందడం ఒక గొప్ప వజ్రాయుధంగా భావించాలి అన్నారు.ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది.మన భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు హక్కు ఉపయోగపడునని భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు పూర్తయిన అర్హులైన ప్రతి ఒక్కరికి, కుల మత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందేందుకు అర్హులైన వాళ్లందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అదేవిధంగా ఓటర్ ఐడి కార్డులో ఉన్న మార్పు,చేర్పులు ఏమైనా ఎడిట్ చేసుకోవడానికి మరొకసారి అవకాశం ఉన్నందున ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలని గుర్తు చేస్తూ ఓటు అనేది డబ్బుకు,మద్యానికి,ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఓటు వేసిన అభ్యర్థులను ఓటర్లు,అని పిలుస్తారు. ఓటు దేశ చరిత్రనే మార్చేస్తుంది.ప్రజాస్వామ్యంకు ఓటే పునాదని మన ఓటు వేసేది బంగారు భవిష్యత్తు కోసమే అనే విషయం మర్చిపోకూడదని నేటి యువతకు తెలిపారు.అందుకే ఓటు హక్కు గురించి దరఖాస్తు చేసుకుందాం,ఓటింగ్ గుర్తింపుకార్డు మనం తీసుకొందాం,ఓటును వేద్దాం మన ప్రాంత,అభివృద్ధి కొరకు ఓటు ఆయుధం లాంటిదని పేర్కొన్నారు.

## హెల్ప్ ఏజ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన శిబిరము.

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సైబర్ నేరాల నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వృద్ధుల యొక్క సైబర్ నేరాలు వాటి రకాలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి చర్యలు, ఆన్‌లైన్ భద్రత కోసం ఉత్తమ పద్ధతులు, ఆర్థిక భద్రత, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టు ఆన్లైన్లో మోసానికి గురి అయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై హెల్ప్ ఏజ్ ఇండియా నుంచి వచ్చిన శ్యామ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం శాఖ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ వారు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం భద్రాచలం పట్టణంలో ఈ మధ్య జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ గురించి సభ్యులకి తెలియజేశారు.అలాగే ఇలాంటి కార్యక్రమా లని వృద్ధులకు ఇంకా నిర్వహించాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కేవీఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. మాదిరెడ్డి రామ్మోహనరావు.జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ.ముత్తయ్య. పంపన సత్యనారాయణ.వీరభద్రరావు, ఐలయ్య. అక్కయ్య.దుర్గాప్రసాద్. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. బద్రీనాథ్. అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు సీనియర్ సిటియన్స్.తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు మావోయిస్టుల అరెస్టు

. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మావోయిస్టు ల ఏరివేతలో భాగంగా చర్ల పోలీసులు నలుగురు మావోయిస్టులను శుక్రవారం అరెస్టు చేసారు. ఇందుకు సంబంధించి చర్ల సిఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం.చర్లమండలం లోని తాలిపేరుడ్యాం సమీపంలో తిప్పాపురం గ్రామానికి వెళ్లే రహదారిలో చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి ఆద్వర్యంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది,సిఆర్పిఎఫ్ 141 సిబ్బందితో కలసి వాహన తనికీలు నిర్వహిస్తుండగా అటవీ ప్రాంతమైన తిప్పాపురం గ్రామంనుండి నలుగురు వ్యక్తులు అటుగావస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకొని విచారించారు.అలాగే వారి వద్ద ఉన్న పాలిథిన్ సంచిని తనకీ చేయగా వావోయిస్టు పార్టీకి చెందిన కొన్ని కరపత్రాలు ఉన్నాయి,నలుగురు వ్యక్తులు గత కొంతకాలంగా నిషేదిత మావోయిస్టు పార్టీలో దళ సభ్యులుగా పని చేస్తున్నారని సిఐ తెలిపారు. పామేడ్ ఏరియా కమిటీ డివిసి సుక్కి ఉడతమల్లు గ్రామంలో ఈ నలుగురిని కలిసి కొన్ని సామాన్లు అలాగే కొన్ని కరపత్రాలు ఇచ్చి తిప్పాపురం గ్రామ సమీపంలో అలాగే చత్తీస్గఢ్ బోర్డర్లో వేయమని చెప్పగా వీటిని తీసుకొని వస్తుండగా ఈ వ్యక్తులు అనుమానాస్పందా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని అరెస్టు చేసినట్లు సిఐ రాజు వర్మ తెలిపారు. పట్టుబడిన నలుగురు మావోయిస్టు దళ సభ్యుల వివరాలు. చత్తీస్గడ్ రాష్ట్రం,బీజాపూర్ జిల్లా, పోలంపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి ఊర అలియాస్ సోమన్న, చతిస్గడ్ రాష్ట్రం, సుకుమా జిల్లా చింతల్ నాట్ మొరోపాల్ గ్రామానికి చెందిన ఉంగ , దంతేవాడ జిల్లా,ఆలనర్ గ్రామానికి చెందిన కడితిలక్కే,సుకుమా జిల్లా కొండపల్లి గ్రామానికి చెందిన సోడి సుక్కే లని తెపిపారు.




## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:

మిర్యాలగూడ: ఫిబ్రవరి: 07

,నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో, జ్యోతిబాపూలే భవనంలో,, మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం, రిజిస్టర్ నెంబర్ 30/2019, పద్మశాలి కుల దైవం మృత్యుంజయుడు శ్రీ మార్కండేయ స్వామి శుభాశీస్సులతో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గం లోని వివిధ మండలాలలోని పద్మశాలి కుల బంధువులతో పాటు బీసీ సంఘం నాయకుల సమక్షంలో అంగరంగ వైభవంగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది, బీసీలంతా ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పలువురు వక్తలు కోరారు, ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ పిల్లలమర్రి రవికుమార్, శాశ్వత గౌరవాధ్యక్షుడు శ్రీ తీరం దాసు వేణుగోపాల్ , కన్వీనర్ శ్రీ పున్న రాములు , గౌరవాధ్యక్షులు చెరుపల్లి పట్టాభి రామయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిప్రోలు రమేష్ , ప్రధాన కార్యదర్శి చిలువేరు బిక్షం ,మరియు కుల పెద్దలు బిసి పద్మశాలి కార్యవర్గ సభ్యులు మరియు రాష్ట్ర బీసీ నాయకులు కోలా సైదులు , బీసీ నాయకులు కంచి సత్యనారాయణ ,బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు దాసరాజు జయరాజు , బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ , మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు ఈశ్వర చారి , బీసీ నాయకులు నాగభూషణం , నందిపాడు మండల అధ్యక్షుడు రావిరాల ప్రకాష్ , నక్కా సత్య ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ సైదులు ,మరియు ఐదు మండలాల నుండి వచ్చిన పద్మశాలి కుల బాంధవులు ఆధ్వర్యంలో జరిగింది



## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42%సీట్లు బీసీలకే ఇస్తామన్నకాంగ్రెస్‌పార్టీనిర్ణయాన్నిస్వాగతిస్తున్నాం

జిడబ్ల్యుఎంసి 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్)



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% సీట్లు బీసీలకే ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ తెలిపారు.కులగణన రాహుల్ గాంధీ ఆలోచన అని దాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆచరణలో సాధ్యం చేసి చరిత్రను సృష్టించారని స్పష్టం చేశారు.42%సీట్లు బీసీలకు కేటాయిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డికి,టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ తెలిపారు.బీసీల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలని పోశాల పద్మ స్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రతోనే బీసీ జనాభా శాతాన్ని తక్కువచూపించింది

బీసీ నాయకులు దామర కొండ కొమరయ్య,తీన్మార్ జై ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 7)



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని బీసీ రాజ్యాధికార సమితి నాయకులు దామర కొండ కొమరయ్య తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు జై ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులు ఏకం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మాట ప్రకారం చేయించినట్టు కనిపిస్తుంది ఈ సర్వేలో 130 బిసి కులాలు జనాభా లెక్క ప్రకారం 60 శాతం ఉండగా ఈ సర్వేను కుట్రపూరితంగానే మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి మాజీ మంత్రి జానారెడ్డిలు కలిసి బీసీ జనాభా శాతాన్ని 15% తగ్గించారు తద్వారా కులగనన సర్వేను మళ్ళీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే బీసీ జనాభా శాతాన్ని తగ్గించి ఓసీలకు 15 శాతానికి పెంచుకున్నారు స్వాతంత్రం వచ్చినప్పటినుండి బీసీల రిజర్వేషన్ కోసం బీసీ హక్కుల కోసం ధర్నాలు దీక్షలు పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి ఇప్పటివరకు బీసీలకు రాజ్యాధికారం రాలేదు రిజర్వేషన్ ప్రకారం బీసీలందరూ ఏకమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు మేధావులు బీసీ రాజకీయ నాయకులు బీసీ ఎమ్మెల్యేలు కులగణన సర్వేను రి సర్వే చేయించాలని డిమాండ్ చేశారు మరియు తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు జై మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బీసీ రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని మల్లన్న పై రెచ్చగొట్టే కామెంట్లు విమర్శలు చేస్తున్నారని ఖబర్దార్ రెడ్డి సంఘాలు తీన్మార్ మల్లన్న పై రెచ్చగొట్టే వాక్యాలు వెనక్కి తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు జంగిలి శ్రీనివాస్, బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఉప్పు నరసయ్య, కోశాధికారి మాడిశెట్టి చిరంజీవి, రంగు మహేందర్ ,బూర లక్ష్మీనారాయణ, వంగరి సాంబయ్య, అంబర కొండ రాజేశ్వరరావు, నగేష్, వైనాల జంపన్న, ఆడప ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఉద్యోగ విరమణ సన్మానోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణం లోని ఎంపిపిఎస్ బి సి కాలనీ పాఠశాలయందు పాదూరి సురేందర్ రెడ్డి ఎల్ఎఫ్ఎల్ ఎచ్ఎం జనవరి నెలలో పదవీ విరమణ అయినందున వారికీ ఘనంగా పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించనైనది.ఇట్టి కార్యక్రమాకనికి ముఖ్యఅతిధిగా మండల విద్యాధికారి ఈ గురువారావు ఎంఎన్ నర్సింగ్ రావు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె శివకుమార్ పిఎస్ ఎల్లంబావి ఎచ్ఎంఎస్ శ్రీనివాస్ హాజరైనారు.బి సి కాలనీ ఎచ్ఎం కె హార్షవర్ధన్ రెడ్డి సభాధ్యక్షత జరిగిన సన్మాన కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనీ వారి సేవలను కొనియాడారు.

## దక్షిణాదిలో తొలిసారిగా బుద్ధ వనంలో పఠణోత్సవం ......
## పాల్గొన్న115 మంది అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు....

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఫిబ్రవరి:07







సికింద్రాబాద్ కు చెందిన మహా బోధి బుద్ధ విహార మరియు అంతర్జాతీయ తి పిటక సంగాయన మండలి( లైఫ్ ఆఫ్ బుద్ధ దమ్మ ఫౌండేషన్ ఇంటర్నేషనల్), తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో శుక్రవారం దక్షిణ భారతదేశపు తొలి అంతర్జాతీయ తి పిటక పఠనోత్సవం ప్రారంభమైనదని మహా బోధి బుద్ధ విహార సీనియర్ బౌద్ధాచార్యుడు ఆనంద బంతే తెలిపారు. బుద్ధవనం ప్రవేశద్వారం వద్దకు చేరుకున్న వివిధ దేశాల బౌద్ధ భిక్షువులను తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డప్పుల వాయిద్యాలతో బుద్ధుని బొమ్మ లతో అలంకరించిన పల్లకితో అశోక ధర్మచక్రం నుండి సాగిన ధర్మ యాత్రలో మన దేశం నుండి 27 మంది, దక్షిణాసియా దేశాలైన శ్రీలంక ,కంబోడియా ,వియత్నాం, థాయిలాండ్ ల నుండి 88 మంది బౌద్ధ భిక్షువులు పాల్గొని స్థూప వనములో నిర్మించిన బౌద్ధ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహా స్తూపం లోపల ఆనంద బంతే ఆధ్వర్యంలో తిపిటక పఠణోత్సవ ప్రారంభ సమావేశంలో బుద్ధవనం రూపశిల్పి చెన్నూరు ఆంజనేయ రెడ్డి బౌద్ధ భిక్షువులకు ఆహ్వానం పలికి బుద్ధ వన నిర్మాణ నేపథ్యాన్ని, విశిష్టతలను తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలని గత 20 ఏళ్లుగా ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ తిపిటకా పఠణ మండలి వ్యవస్థాపకరాలు వాంగ్ మే డిక్సీ ఈ సందర్భంగా హాజరైన బౌద్ధ భిక్షువులకు బుద్ధ వందనాల తో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో బుద్ధుని ధర్మ చక్ర ప్రవర్తన సూత్రాన్ని, బుద్ధ వచనాలను వివిధ దేశాల బౌద్ధ భిక్షువులు గానం చేశారు. మధ్యాహ్నం జరిగిన రెండో సమావేశంలో హాజరైన వారిలో సీనియర్ బౌద్ధ భిక్షువులైన ఇట్టకా మహాధర కు గౌరవ వందనాన్ని సమర్పించే కార్యక్రమాన్ని ఆనంద బంతే నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ను మహాబోధి బుద్ధ విహార అధ్యక్షులు కశ్యప బంతే బుద్ధ ప్రతిమను బహుకరించి సత్కరించారు. బుద్ధవనం ఓ ఎస్ డి సుధాన్ రెడ్డి పర్యటక శాఖ కార్యదర్శి కి బుద్ధవనం జ్ఞాపికను బహికరించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ మాట్లాడుతూ బుద్ధ వనంలో ఇటువంటి గొప్ప కార్యక్రమం జరగడం సంతోషకరమైన విషయమని ఇటువంటి కార్యక్రమాల కు తెలంగాణ పర్యటక శాఖ తగు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం వాంగ్ మే డిక్సీ కి బుద్ధవనం జ్ఞాపికను బహుకరించి సత్కరించారు .ఈ కార్యక్రమంలో మహాబోధి బుద్ధ విహార భిక్షువులు బుద్ధ పాల, సంఘ పాల, థాయిలాండ్ కు చెందిన ప్రసుబన్ ఖసియాంగు, ప్రపలాద అమూల్ పోల్మన్, కంబోడియాకు చెందిన ధర్మసిరి, వియత్నాంకు చెందిన హూ య న్ మిన్ దాన్, లావోసుకు చెందిన ఎనాయ్ భౌలాఫి%శీ% భిక్షువులు, బ్రెజిల్కు చెందిన ఉపాసక నెల్సన్ చమ్మ ఫి లో, బుద్ధ వనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, శాసన, రవిచంద్ర, శ్యాంసుందర్రావు వీరితోపాటు బౌద్ధాభిమానులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా గొంతుక న్యూస్ పేపర్ కేలండర్ ఆవిష్కరించిన నాగార్జున సాగర్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు -పాల్తి శంకర్ నాయక్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం :ఫిబ్రవరి:07

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో ప్రజా గొంతుక న్యూస్ కేలండర్ ను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ షేక్ షాకిర్ యొక్క కుమారుడు షేక్ ఆర్మాన్ మాలిక్ ,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కంభంపాటి కృష్ణ , నాగార్జున సాగర్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పాల్తి శంకర్ నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి చిట్టి మల్ల సరేష్ , పెద్దవూర మండల జనరల్ సెక్రెటరీ పల్లబోయిన ఆంజనేయులు, మండల నాయకులు జూలకంటి మట్టరెడ్డి , మరియు కుంటిగొర్ల రాజశేఖర్ ,రమావత్ శ్రీరాములు నాయక్ , పాల్గొన్నారు

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 7 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,రత్నాపూర్ గ్రామంలో రవీందర్ గౌడ్ ద నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, చేరివిరాల అశోక్, నాయిని వేమారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, చిక్కుడు బాలేష్, బొగ్గుల శ్రీనివాస్ ఉట్ల భాస్కర్, ఊట్ల శ్రీనివాస్, రమేష్ గౌడ్,బెస్త మల్లేష్, సిర్గ శేఖర్, కరణం రాజు, బొగ్గుల విజయ్, గంట రాములు, బొగ్గుల సత్తయ్య, సీతారాం తాండ గ్రామ శాఖ రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా.

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 07,కొండమల్లేపల్లి



ఈరోజు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలను స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ కొండమల్లపల్లి లో జరపగా మొదటి బహుమతిగా గౌరిగుంట తండా చెందిన క్రీడాకారులు మరియు ద్వితీయ బహుమతిగా గుడి తొండ కు చెందిన యువకులు గెలుపొందినారు ఇట్టి కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ ఎస్సై రామ్మూర్తి ఎంఈఓ నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని క్రీడాకారులు ఉద్దేశించి యువత సక్రమార్గంలో నడవాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పెండ్లి పోలీస్ ఆవశ్యకతను వివరించినారు.

## ఈ నెల 9న ఉద్యమ జేఏసీ మహిళలకు శిక్షణ

భువనగిరి.ఫిబ్రవరి 7 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్.కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న మేడిపల్లిలో ఉద్యమ మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా జేఏసీ మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా.యాదగిరి. ప్రొఫెసర్ కోదండరాం ప్రొఫెసర్ ఆకునూరి మురళి కళాకారుల చైర్పర్సన్ వెన్నెల. ముఖ్య అతిథులు వస్తున్నందున.మహిళలు అధిక సంఖ్యలో వచ్చి శిక్షణ తరగతులకు హాజరు కాగలరని ఆమె పిలుపునిచ్చారు

## ఈనెల 15న ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 7:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్ పత్రిక ప్రకటనలో ఈనెల ఫిబ్రవరి 15న మండలంలోని తండాలలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, మండల కేంద్రం నుండి భారీ ర్యాలీతో నర్సాపూర్ నియోజకవర్గ పట్టణంలో ర్యాలీ ఉంటుందని ఈ కార్యక్రమానికి మండలంలోని గిరిజన సోదరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

## తాగు నీటి కి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు

ప్రజా గొంతుకు ఎలిగేడు




గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎలిగేడు ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం బురహాన్ మియాపేట గ్రామంలో త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు గ్రిడ్ ఏఈ సూర్య తేజ తో కలిసి గేట్ వాల్స్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు వీరి వెంట పంచాయతీ కార్యదర్శి సుంక మహేష్ గ్రిడ్ సిబ్బంది పాల్గొన్నారు

# అనుమతి లేని ఫంక్షన్ పై చర్యలు తీసుకోండి.

అక్రమ ఫంక్షన్ హల్ ను వెంటనే సీజ్ చేయాలి.. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కు రమణి మల్యాల ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, ప్రజాగొంతుక :





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ లో గల ఫంక్షన్ హల్ కు మున్సిపల్, గ్రామపంచాయితి అనుమతులు లేకాపోవడమే కాకుండా భవన నిర్మాణం మరియు ఫంక్షన్ హల్ లో కిచెన్ నిర్మాణం వలన చుట్టుపక్కల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నా విషయంపై ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మల్యాల కు స్థానిక మహిళలు పిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఆమె తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ..గండి మైసమ్మ గార్డెన్ ఫంక్షన్ హల్ జిం2 నిర్మానానికి అమమతులు లేకుండా ఫంక్షన్ హల్ నిర్మాణం చేయడమే కాకుండా సరైన ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయకుండా ఫంక్షన్ హల్ నిర్మాణం చేపట్టారు. అంతేకాకుండా ఫైర్ యుక్సిడెంట్సు జరిగే అవకశాలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. ఈ అక్రమ ఫంక్షన్ హల్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ ను ఆమె కోరారు..నివాస ప్రాంతాల్లో వాణిజ్య, వ్యాపారాల పేరుతో మహిళలను ఎవరు ఇబ్బందులకి గురిచేసిన సహించేదిలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులకు లేకుండా చేపట్టిన అక్రమ కట్టడంపై చర్యలు తీసుకుని వెంటనే సీజ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా నవగ్రహ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 7)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో శ్రీ సంజీవ ఆంజనేయ దేవాలయంలో శ్రీ రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిత్యాది నవగ్రహ పున ప్రతిష్ట మరియు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవత విగ్రహ ప్రతిష్ట పూజలు గ్రామంలోని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీరామ దాసు భజన మండలి తెలంగాణ రాష్ట్ర సొసైటీ సామూహిక సేవా సంస్థ సభ్యుడు పోతు రాములను శాలువాతో సత్కరించి షీల్డ్ అందజేయడం జరిగింది ఈ పూజలలో వివిధ గ్రామాల వచ్చిన భజన మండలి కమిటీలు ఉత్సాహంగా పాల్గొని నవగ్రహ విగ్రహ ప్రతిష్ట స్థాపన విజయవంతంగా జరిగిందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పత్తిపాక మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి పాల్గొని వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన మండలి కమిటీలకు పత్తిపాక శ్రీరామాంజనేయ భజన మండలి షీల్డ్ లను వారి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 12 వేలు జీవన బృతి వెంటనే అమలు చేయాలని

ప్రజాగొంతుక ఫిబ్రవరి 7 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి



దమ్మపేట మండలంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఉపాధి కూలీ లందరికి 12 వేల జీవన బృతి వెంటనే అమలు చేయాలని కోరుతూ కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కు మెమోరాణం అందించిన అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఉపాధి హామీ పనులు జిల్లాలో ప్రారంభమవుతున్నాయని అయితే ఉపాధి హామీ కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,ఉపాధి పనులకు వచ్చేవారు ఎక్కువగా వ్యవసాయ కార్మికులే నని ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేనందున పనులు దొరకనందున పేద ప్రజలు ఉపాధి హామీని నమ్ముకుని జీవిస్తున్నారు అయితే పని ప్రదేశాలలో మంచినీరు,నీడ,మెడికల్ కిట్లు,పనికి అవసరమైన పనిముట్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించ లేనందున తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారాని అన్నారు.అంతేకాకుండా పార,గడ్డపార,తట్టలు తదితర పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని మరి కొంతమంది 100 రోజులు పూర్తి చేసుకొని మిగతా రోజులు ఏ పనులకు వెళ్లాలో అర్థం కాక ఆందోళనకు గురవుతున్నారు కనుక ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించలని రోజు కొలతలతో సంబంధం లేకుండా 600 రూపాయలు రోజు కూలి చెల్లించాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.ఉపాధి పనులకు కేటాయించిన నిధులను ఉపాధి పనులకే ఖర్చు చేయాలని వారం వారం డబ్బులు చెల్లించాలని,అలాగే పాత బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్,జిల్లా నాయకులు బొర్రా వెంకన్న,దాసరి సాయి,శాస్త్ర బోయిన వెంకటేశ్వరరావు,తెల్లం రాజులు,తదితరులు పాల్గొన్నారు.

# దంతన్ పల్లిలో వెంకటరామిరెడ్డి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 7:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామానికి చెందిన దుర్గం పుష్ప అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా విదేశీ పర్యటనకు వెళ్లిన శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి గ్రామస్తులు చెప్పడం జరిగింది చెప్పిన వెంటనే వారి తమ్ముడు చింతల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గొల్ల లింగం, గజేంద్రుల నర్సింలు, గడ్డం నరేష్, నాంచారి వేణు, గజేంద్రుల శ్రీశైలం, దుర్గం ఆంజనేయులు, గొల్ల రాములు, ఆంజనేయులు గౌడ్, దంతాన్ పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు, పోచమ్మ బస్తి వాసులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్.



ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్. పుష్ప మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీర్ రాజ్, యువ నాయకులు తోకల మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.యువ నాయకుడు తోకల మురళీకృష్ణ లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప ఆశ్రయంగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు మేలు జరుగుతోందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# “కులగణన”కాదు,కాంగ్రెస్ కుతంత్రాల గణన

బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ

కొందరు కాంగ్రెస్ వర్గీకరణ సంబరాలపై ప్రజల విమర్శలు ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)




:నేడు కొందుర్గు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కులగణన,వర్గీకరణ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మహమ్మద్ అలీ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1న వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా,ఇప్పటి వరకు కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, మంద కృష్ణ మాదిగ చేపట్టిన “లక్ష డప్పులు వేల గొంతులు” కార్యక్రమానికి బెదిరిపోయి,హఠాత్తుగా వర్గీకరణకు సిద్ధమైందని విమర్శించారు.తెలంగాణ ప్రభుత్వం గతంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన చివరకు అసత్య లెక్కలతో తుస్సుమనిపోయిందని,కాంగ్రెస్ సొంత ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యే ఈ గణనపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.బీసీలను ఉద్ధరిస్తామనే మాయ మాటలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు పొందేందుకు డ్రామాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ,నిజంగా చిత్తశుద్ధి ఉంటే పారదర్శకమైన కుల గణన చేసి చూపించాలి” అని ఆయన డిమాండ్ చేశారు.అణగారిన వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం %-% కాంగ్రెస్ భూస్థాపితం తథ్యం!”దేశానికి ఆదర్శమని చెప్పుకుంటూ వక్రపథంలో వెళ్లి బోర్లా పడిన కాంగ్రెస్, అణగారిన వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు,కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తుంది”అని మహమ్మద్ అలీ హెచ్చరించారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 07/02/25.కరుణాకర్





కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాం ను సందర్శన చేసారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, గోదాములో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును సి.సి.టివి ద్వారా తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# యు పి ఎస్ విధానానం వల్ల ఉద్యోగుల ఆర్థికభద్రతకు ముప్పు

యుపిఎస్ పై యుద్ధం మొదలైంది కె.యం.చంద్రకాంత్ సీపీఎస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి

గండీడ్ ఫిబ్రవరి 7 ప్రజా గొంతుక న్యూస్





మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ కోంరెడ్డిపల్లి ,పియస్ ఆశిరెడ్డిపల్లి, యుపియస్ రుసుంపల్లి లలో యూపీఎస్ పై యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న లిటి ఎస్ సి పి ఎస్ ఇ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.యం.చంద్రకాంత్, ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్ లుబిఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కే.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానంకు ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మార్చ్2న ఉద్యోగ ఉపాధ్యాయుల తో హైదరాబాదులో యుపిఎస్ పై యుద్ధభేరి ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన కార్యక్రమంతో పాటు భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరై యుపిఎస్ విధానం పట్ల వ్యతిరేకతను తెలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నఐటీ సెల్ ఇంచార్జి గడ్డం వెంకటేష్.గండీడ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధానకార్యదర్శి లక్ష్మయ్య,కోశాధికారి అశోక్ బాబు,జిల్లా బాధ్యులు కృష్ణారెడ్డి,సంజీవరెడ్డి,మోహన్ రెడ్డి,రాము. పి ఆర్ టి యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,టి జి యూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హీరాలాల్, మండలఅధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ ఉపాధ్యాయులు బాలరాజ్ గౌడ్, రామ్ గోపాల్,ధర్మ, బాలరాజ్, కృష్ణ, గోవర్ధన్, ప్రభాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారుబి



## అనారోగ్యంతో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 7 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండలంలో ముకమామిడి పంచాయతీ లో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గడ్డం నాగరాజు(34) అనారోగ్యంతో మృతి చెందాడు.గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కొత్తగూడెం లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది అని కుటుంబ సభ్యులు తెలియపరచరు.మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కొడుకు ఉన్నారు.నాగరాజు మృతితో ఆ కుటుంబం మరియు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశలకు సీట్లు భర్తీ చేయాలి. కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. 07/02/25.కరుణాకర్.





జవహర్ నవోదయ విద్యాలయం వచ్చే విద్యా సంవత్సరానికి 9 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయం లో 9వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి రేపు ( 8-2-2025) జరుగనున్న ఎంట్రెన్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు, తొమ్మిదవ తరగతి కోర్సుకు ఉదయం గం.11-15 నుండి గం.1-45 నీ. వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంట్రెన్స్ నిర్వహణకు 14 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, 13 కేంద్రాలు కామారెడ్డి లో, ఒక కేంద్రం నిజాం సాగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇందుకు 9వ తరగతి పరీక్షకు 1739 మంది, ఇంటర్మీడియట్ కు 2103 మంది విద్యార్థులకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రాల వద్ద 144 ( 163 %దీచీూ%) సెక్షన్ విధించాలని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అవసరమైన మందులతో నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ని ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు తెలిపారు. పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కులగణన చేపట్టిన

కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 7) సూర్యాపేట:



సూర్యాపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని మాట ఇచ్చి కులగణనను విజయవంతంగా ఆచరణలోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కులగణను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ను ప్రభుత్వం కల్పిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు



## మండలంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలం పాతగంగారం గ్రామం లో జరుగుతున్న తాటి వీరభద్రం కుమారుడు నవీన్ వివాహ వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,నందమురి సురేష్,సోడెం గంగరాజు,తాటి పోతురాజు,తాటి రవి,మండల యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్,ఇస్మాయిల్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరం చంద్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని శుక్రవారం రోజున యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొమిరెడ్డి కరం చంద్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటకం చంద్రశేఖర్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముక్కెరరాజేష్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కడకుంట్ల నాగరాజ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్యాల సందీప్, రవి పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించిన డాక్టర్.మేరుగు.యశస్విని

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్)

:ఎం.జి.ఎం. హాస్పిటల్,(పీ.పీ. యూనిట్)అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ లో నులి పురుగుల నివారణ పై అంగన్వాడి టీచర్లకు మరియు ఆశ కార్యకర్తలకు మీటింగ్ నిర్వహించి శిక్షణ ఇచ్చిన వైద్యాధికారిని డాక్టర్ మేరుగు.యశస్విని. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము 10 ఫిబ్రవరి 2025 మరియు మా అప్ డే 17 ఫిబ్రవరి 2025 న నిర్వహించనున్నట్లు తెలిపినారు .దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం జరిగినది.పాఠశాలలు,కళాశాలలు,అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు,తద్వారా ఆల్బెండజోల్ 400ఎమ్ జీ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు.. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని,2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ చూర్ణం చేసి ఇవ్వాలి.3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరినారు.పిల్లలలో నులి పురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక,మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా,రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి.కాబట్టి సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, ప్రజలలో అవగాహన కల్పించారు జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ యశస్విని కోరినారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నర్మద,రామ రాజేష్ ఖన్నా, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

సమాజంలో చైతన్యాన్ని నింపి, మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రమాబాయి బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఎంతగానో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం రచించడంలో ఆమోదించడంలో ఆమె ఎన్నో సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు కుటుంబానికి కూడా దూరంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఉండేలా ధైర్యాన్ని నింపిందని తెలిపారు. అంబేద్కర్ ప్రతి అడుగు లో ఆమె అడుగు వేసి దేశానికోసం ఎంతగానో పాటుపడ్డారన్నారు. ప్రస్తుతం మహిళ లు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే రమాబాయి పాత్ర ఎంతగానో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, గోరువంతుల నారాయణ, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, నాయకులు సిరికొండ రాములు, కల్లూరి దేవయ్య, మోచి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులతో పీఏసీ చైర్మన్ గాంధీ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 07 (ప్రజాగొంతుక):

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్ లలో నెలకొన్న సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శుక్రవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్ ఈ శంకర్ నాయక్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈలు ఆనంద్, విశాలాక్షి, ఏయూ జగదీష్, రషీద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడి పూజ

ప్రజాగొంతుక (పాపన్నపేట)



పాపన్నపేట మండల కేంద్రంలోని శుక్రవారం నాడు నార్సింగి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు గురు స్వాములు శివస్వాములు మహా పడిపూజకు ప్రాప్తులై ప్రత్యేకంగా శివపార్వతులకు పల్లకి సేవ ద్వాదశ కలశాలతో మహా రుద్రాభిషేకం 108 కలశాలతో పార్థవ శివ స్వామి చేత పార్థవ లింగానికి అభిషేకం జరుపబడింది ఈ కార్యక్రమంలో గురు స్వాములు సదానంద స్వామి సంగారెడ్డి స్వామి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శివ స్వాములు ప్రజా ప్రతినిధులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సమాజ సేవకు కొంతైనా తోడ్పాటును అందించాలి

కీ!శే!!చిల్లంచర్ల అనంతరాములు వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ప్రతి ఒక్కరు సమాజ సేవకు కొంతైనా తోడ్పాటు అందించాలని శ్రీ భానుపురి సేవా బృందం నిర్వాహకులు శ్రీరంగం రాము తెలిపారు. శుక్రవారం చిలంచర్ల అనంత రాములు 3 వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తెలు వెంపటి రజని, సోమా కృష్ణవేణి, నకరికంటి వేదవతి, వనపర్తి మమత, గుండా స్వప్న ,శ్రీ భానుపురి సేవాబృందం వాసవి యూత్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో 200 మంది పేషంట్ల సహాయకులు, సిబ్బందికి అన్న ప్రసాద వితరణ, ఆస్పత్రిలో డెలివరీ అయిన తల్లి పిల్లలకు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ, అన్ని వార్డులో ఉన్న రోగులకు ఫ్రూట్స్ బాక్సుల పంపిణీ, శ్రీ అన్నపూర్ణ అనాధ మానసిక వికలాంగుల వృద్ధాశ్రమంలోని నారాయణులకు మధ్యాహ్న అన్న ప్రసాద వితరణ, అనాధలకు బెడ్ షీట్స్ పంపిణీ తో పాటు గో సేవా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజులు, పెళ్ళి రోజులు, వర్ధంతులు ఆర్భాటాలు లేకుండా సమాజంలో ఉన్న అనాధలకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు తోట శ్రీనివాస్, లక్ష్మి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పబ్బతి వేణుమాధవ్ బిక్కుమళ్ళ కృష్ణ, వెంపటి శబరినాథ్ యామ సంతోష్ ,వెంపటి రవితేజతదితరులు పాల్గొన్నారు.




# ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం....

సిద్దేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కోసం రాబోయే మహా శివరాత్రికి జరగబోయే స్వామి వారి బ్రహ్మోత్సవాల నిర్వహణకై తగు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు నిర్ణయించనైనది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీ ,మరియు ముఖ్య అర్చకులు, ఓం నమశివాయ ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ,డైరెక్టర్ లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బాల భాస్కర్ , తిరుపతి రెడ్డి, మంతపురి రాములు, కీసరి రమేష్ ,సత్యనారాయణ, శివరాములు , శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య , బిక్షపతి, రాజయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక సమావేశం గురించి,డీసీసీ కార్యాలయంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బచన్నపేట మండల గ్రామ శాఖ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డిమాట్లాడుతూడీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలోపార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరంఉందన్నారు..నాయకత్వం అంటే పదవులు కాదు, బాధ్యతలు అని గుర్తు చేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే విధంగా సత్సంకల్పంతో ముందుకు వెళ్లాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరి సమస్యలను పార్టీ స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు..ప్రతి కార్యకర్త జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలతో నిత్యం సన్నిహితంగా ఉంటూ, వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకుడు ఇజ్జగిరి రాములు ,మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు– లోగుట్టు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

ఎగిరిన పక్షులు
ఎత్తు పల్లాలు
వాతావరణపు
మార్పుల సంకేతం
పెరిగిన తత్వం
పంచును జీవ
వాయువును ఫలించును
పండ్ల రూపంలో
విలువైన స్నేహపు
జంతువుల పొదరిల్లు
భూతల మార్పులు
కేంద్ర బిందువు
కూలంకశంగా పరిశోధించే
కణం కణం నింపుకున్న తత్వం
మట్టిని ఆసరాగా
చేసుకునే జన్మ
నీటిలో పొదగ గల
భూమిపై జీవించగల
జిజ్ఞాస స్వార్థం లేని
జీవితం,తారతమ్యం
చూపని కపటం లేని
స్థితి గతులపై
సంచరించకుండా
సంసయించకుండా
జీవన పరిణామాలపై
కోసం మెరుపు అంత
కొలమానం లేని
ఆకుల అంతరార్థాన్ని
ఆలముగా స్వీకరించి
పెరుగుతున్న బెరడును
వయస్సుగా నిర్ధారించుకొని
స్థిరమైన చలనం
ఓ కూర్పు కూడుగుతున్న వేర్ల
కూర్పు కూటముల
నిర్మాణము నడవడికలు
మనుషుల రోగాలపై
మందువు, మరణపు
జాడకు దీటైన గోడ!!

ఇట్లు, రేఖల ప్రభాకర్ డి ఈ ఈ



## పి.ఏ.సి.ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం



.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పి.ఏ.సి.ఎస్ నూతన కార్యాలయం మొదటి అంతస్తు నూతనంగా ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించిన పి.ఏ.సి. ఎస్.చైర్మన్ పరుచూరి రవి కుమార్ రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు కాకి అనిల్ చర్ల మండల రైతులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మేము పిల్లర్లం



ప్రజా గొంతుక డెస్క్ తేలంగాణలో ఇటీవలే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ కావడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేకెత్తించిన విషయం విధితమే.రహస్య భేటికి ముఖ్యుడుగా భావిస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తాజాగా స్పందించారు.నగరం నడిబొడ్డున అందరం కలిసి ఒకచోట కలిస్తే.. అది సీక్రెట్ మీటింగ్ ఎలా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నియోజకవర్గాల్లో ఉన్నటువంటి సమస్యలపై అంతా ఒకచోట కూర్చొని మాట్లాడుకున్నామని వెల్లడించారు. పలు సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చామని తెలిపారు. దశాబ్దాల కాలం తరువాత మా పాలమూరు జిల్లా నుంచి రాష్ట్రానికి సీఎం అయ్యారని.. ఆయనకు ఎల్లప్పుడూ పిల్లర్లలా మేము ఉంటామని తెలియజేశారు అనిరుధ్ రెడ్డి. జడ్చర్ల చుట్టు పక్కల ఉన్న వేలాది భూదాన్ భూములన్నీ గత ప్రభుత్వంలోని నాయకులు ధరణీ పేరుతో కొట్టేశారని మండిపడ్డారు.

# మెరుగైన విద్యాబోధన సరైన వసతి సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలి.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది) శుక్రవారం మెదక్ జిల్లాకలెక్టర్ నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో కలెక్టర్ రాత్రి బస చేశారు.అంతకుముందు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలుతెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్, భోజనం తయారీ చేసే విధానాన్ని పర్యవేక్షించారు.అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసిన కలెక్టర్,వారికి తగు సలహాలు, సూచనలు చేశారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని జిల్లాలో హాస్టల్లోని భోజన నాణ్యత మెరుగైందని,విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన తెలిపారు.

ప్రస్తుతం105 హాస్టల్లో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు అంతా పనిచేశారని, జిల్లాస్థాయిలో అయ్యే వసతుల ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని త్వరలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు పని చేస్తున్నామని తెలిపారు. విద్యలో అత్యంత వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇటు ఉపాధ్యాయులకు విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్, శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





